తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
13 సెప్టెంబర్ 2025
పేజీలు : 08
Follow :

# బొడ్డెమ్మ.. బొడ్డెమ్మా... కోల్...!



## గ్రామాల్లో ప్రారంభమైన బొడ్డెమ్మ పండుగ వేడుకలు

- **తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న సంబరాలు....**
- **ఆటపాటలతో హెూరెత్తించనున్న యువతులు, మహిళలు, చిన్నారులు...**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12 (జనం సాక్షి): తెలంగాణ విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమని చెప్పవచ్చు. యాస, భాషలోనే కాదు... ఇక్కడి పండుగలు కూడా విభిన్నంగా ఉంటాయి. సద్దుల బతుకమ్మకు ముందు తొమ్మిది రోజులపాటు పెళ్లికాని యువతులు, చిన్నారులు ఆనందంగా జరుపుకునే ఉత్సవాలలో బొడ్డెమ్మ పండుగ ఒకటి. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండే గ్రామాలలో అత్యంత వైభోపేతంగా బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. బొడ్డెమ్మ పండుగ విశిష్టతపై ప్రత్యేక కథనం...**

బతుకమ్మ బిడ్డనే బొడ్డెమ్మ అన్నది పరిశోధకుల అభిప్రాయం. బొడ్డెమ్మకు బొట్టే, బొడిప, బొటిమ, పొట్టి అనే పర్యాయ పదాలు ఉన్నాయి. ఈ పదాలన్నింటికీ చిన్నది అనే సామాన్య అర్థం కనిపిస్తుంది. బొడ్డెమ్మ అంటే ధాన్యపు గుప్ప అనే అర్థం కూడా ఉంది. ఉదంబర చెట్టును సంతానం లేని వారు వివాహం జరగడంలో ఆలస్యమైన వారు పూజించే అనుష్టాన సాంప్రదాయం బహుళ ప్రచారంలో ఉంది. గుదంబర చెట్టునే అత్తి చెట్టు లేదా మేడి చెట్టు అని కూడా అంటారు. ఇలా ఈ చెట్టు పూజనే బొడ్డె పూజ అయిందని పెద్దలు చెబుతున్నారు. ఈ పండుగ ఆడపిల్లలకు ప్రత్యేకము. వాళ్లు ఇంటి ఎదుట ఆడుతూ, పాడుతూ ఉంటే పెద్దలు ముచ్చటపడి పోతుంటారు. వినాయక నిమజ్జనం ముగిసిన ఏడు రోజుల తర్వాత భాద్రపద పంచమి నుంచి బొడ్డెమ్మ పండుగను జరుపుకుంటారు.

### బొడ్డెమ్మను తయారు చేయడం ఇలా...

చెరువు నుంచి తెచ్చిన రేగడి మట్టితో లేకుంటే పుట్టమన్నుతో పీటపై బొడ్డెమ్మను తయారుచేస్తారు. కొందరు వలయాకారంలో ఐదు దొంతరులుగా, మరికొందరు చతురస్రాకారంలోనూ తయారుచేస్తారు. తర్వాత ఎర్రమట్టితో బొడ్డెమ్మను అలికి ముగ్గులు పెట్టి ప్రత్యేకంగా అలంకరిస్తారు. చివరి భాగంలో కలశం పెట్టి అందులో బియ్యం పోస్తారు. కలశం పైన రవిక బట్ట చుట్టి తమలపాకులో పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు. ఈ బొడ్డెమ్మను రుద్రాక్ష, బీర, మల్లె, జాజి పూలతో అలంకరించి దేవుడి గదిలో పెట్టి పూజిస్తారు. సాయంత్రం వాకిట్లో అలుకు చల్లి చుక్కల ముగ్గు వేసి బొడ్డెమ్మను పెట్టి 9 రోజులపాటు పాటలు పాడుతూ ఆడతారు.

### బాయి బొడ్డెమ్మ...

తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలోని కొన్నిచోట్ల బాయ్ బొడ్డెమ్మగా కూడా పిలుస్తారు. దీనికోసం చిన్న గుంత తవ్వి చుట్టూ నాలుగు దిక్కుల నాలుగు గద్దెలు వేసి అలికి ముగ్గులు పెట్టి పూలతో అలంకరించి బావి మధ్య ఒక వెంపలి చెట్టు మొక్కను నాటుతారు. తర్వాత దాని చుట్టూ ఉన్న గద్దెలపై పూలు వేస్తూ పాటలు పాడుతారు. చివరి రోజున ఆ పూలను నీటిలో నిమజ్జనం చేస్తారు.

### పందిరి బొడ్డెమ్మ...

కొన్నిచోట్ల పందిరి బొడ్డెమ్మ అంటూ విభిన్నంగా జరుపుకుంటారు. ఇంటి ముందు సీతాఫలం కొమ్మలు, ఆకులతో చిన్న పందిరి వేసి ఆ పందిరి లోపలి వైపు కప్పునకు సీతాఫల కాయను, మొక్కజొన్న కంకిని వేలాడదీస్తారు. తర్వాత వాటి కింద అలికి ముగ్గులు వేసి పుట్టమన్నుతో తయారుచేసిన మిగతా 9లో..



# పాఠశాల నిర్వహణ భేష్

- **ఉపాధ్యాయుల పనితీరు అభినందనీయం**
- **పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**పాలకుర్తి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రంలోని కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఇంచార్జీ డీఈవో, జిల్లా ఆదనపు కలెక్టర్ పింకేష్కుమార్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణ అంతా కలియ తిరిగారు. ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాల వాతావరణంలా తలపిస్తుంది. పాఠశాల పరిశుభ్రత, స్వచ్ఛతను, గార్డెన్, కిచెన్ గదులను కూడా పరిశీలించారు. ఇక్కడి పని చేస్తున్న ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తుండడం బేషుగ్గా ఉందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిదిరాల శ్రీనివాస్ ను రూ.4 లక్షలు వెచ్చించి ప్రభుత్వ పాఠాలను ప్రైవేటు పాఠశాలగా దీటుగా తీర్చిదిద్దడం అదనపు కలెక్టర్ పింకేష్కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి ఎవరైన చిత్తశుద్ధి. క్రమశిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణిస్తారని అన్నారు. అందులో భాగంగానే శ్రీనివాస్ తన స్వంత ఖర్చు భరించి పాఠశాలను అభివృద్ధి చేయడమే కాకుండా ఈ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు సైతం విధుల్లో ప్రత్యేక శ్రద్ధ ఉందని అన్నారు. సేవ చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఆయన వెంట డీపీవో స్వరూప, ఎంఈవో పోతుగంటి నర్సయ్య. ఎంపీడీఓ రవీందర్, ఎంపీవో వేణుమాదవ్, చంద్రశేఖర్, ఉన్నారు.

# అధికారులు అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అలసత్వం వహించవద్దు

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ రూరల్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ,పంచాయతీరాజ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అధికారులు పనులను స్వయంగా పర్యవేక్షించి నిర్ణీత గడువులోగా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి,పంచాయతీ రాజ్ ఈ. ఈ చందునాయక్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **ఎంఎస్పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య**
- **వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్**



**గూడూరు, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** కాంగ్రెస్సు ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ ఎం ఎస్త పి రాష్ట్ర నాయకులు పాశం సాంబయ్య,వికలాంగుల జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు మండలంలోని పొనుగోడు గ్రామంలో వికలాంగులు, వృద్దులు, వితంతువులు, గీత కార్మికులు,మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా పాశం సాంబయ్య,రుద్ర తిరుపతి హాజరై మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు వృద్ధులకు,వితంతువులకు, చేనేత కార్మికులు,గీత కార్మికులు,ఒంటరి మహిళలకు,ఆరువేల రూపాయలు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 2సంవత్సరాలు కావస్తున్న హామీలను అమలు చేయలేదని అన్నారు. అదేవిదంగా పింఛన్ల పెంపుకై సెప్టెంబర్ 15న,గూడూరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ఈకార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న వికలాంగులు, వృద్దులు,వితంతువులు,గీత కార్మికులు, ఒంటరి మహిళలు,ఆసరా పింఛన్ దారులు,అతిథిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు, ఈ సమావేశంలో జిల్లా నాయకులు బుడిగే శ్రీరాములు,మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్, బోల్లం లక్ష్మణ్, శ్రీనివాస్, వికలాంగులు, వృద్దులు, వితంతువులు, గీత కార్మికులు,పింఛన్ల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి)**బెల్లంపల్లి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోశుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ చేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ ఈ నెల 19, 20, 21 తేదీలలో హైదరాబాద్ నార్సింగ్ లోని ఓం కన్వెన్షన్ హాల్ లో జరుగనున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మకత పూర్తిగా మారిందని, ఇటువంటి ఎక్స్పోలకు కొత్త పరికరాలు డిజిటల్ టెక్నాలజీలు ప్రజలకు చేరువ కాలంలో దోహదపడుతాయని తెలిపారు. యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను పొందగలరని సూచించారు. ఫోటోగ్రఫీ రంగం ఇప్పుడు రానున్న టెక్నాలజీ కూడా ఫోటోగ్రాఫర్లు వాడుకోవాలని ఎక్స్పోలో కెమెరాలు, లెన్స్, డ్రోన్లు, ప్రింటింగ్ పరికరాలు, లైటింగ్ సిస్టం, ఫోటో ఎడిటింగ్ సాఫ్ట్వేర్లు, స్టూడియో మోడల్స్ ప్రదర్శించినున్నట్లు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గం లోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, ప్రొఫెషనల్ స్టూడియోలు ఆసక్తిగల యువత తప్పక పాల్గొని ప్రయోజనకం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కుంభాల రాజేష్, అధ్యక్షులు ఆకుల వేణు, ప్రధాన కార్యదర్శి కంపెల్లి విజయ్, కోశాధికారి మడుపు విక్రమ్, జిల్లా మాజీ కార్యదర్శులు కాంపెల్లి శంకర్ బాబు, ఆకునూరి రాజ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతారవేణి తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీను, మెరుగు పోషం, రుకుం ప్రసాద్, ప్రేమ్ దాస్, కట్ల వెంకటేష్, కొనూరి శంకర్, త్రివి మోహన్, గజెల్లి రఘు, అర్జున్, రవి సాగర్, గుమ్ముల రాము, కాళీ చరణ్, దుంద్ర మహేందర్, నరేష్, సూర్య, గుర్రాల రాజు, ప్రశాంత్, నాగరాజు, ఎలీషా, కటికినపెల్లి కిరణ్, అనిల్, గౌతం, సన్నీ, శివ పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 12(జనం సాక్షి):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ని గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటంజెంట్ వర్కర్ల సమస్యల కొరకు గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్స్ శుక్రవారం చిరుతపల్లి -2 ఎస్టి గర్ల్స్ హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లు నిరవధిక సమ్మెను నిర్వహిం చారు.ఈ సమ్మెలో భాగంగా వారు మాట్లా డుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలని అన్నారు. టైం స్కెల్ పెంచాలని, ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని, మరణించిన వారి స్థానం లో కుటుంబ సభ్యులకు స్థానం కల్పించాలని అన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పలు రకాల డిమాండ్ల తో కూడిన నిరవధిక సమ్మె ను చేపట్టా మని, డైలీ వేజ్, కాంటిం జెంట్ వర్కర్ల సమస్య లు పరిష్కారం అయ్యే వరకు ఈరోజు నుండి హాస్టల్ వంటలు బంద్ చేస్తున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో చేలే శాంత, పాయం ఇర్పజయలక్ష్మి, కుర్సం సుజాత తదితరులు పాల్గొన్నారు.

# డమ్మీతుపాకీతో డ్యాన్స్ చేసినవ్యక్తిపై కేసునమోదు:సిఐ ప్రవీణ్ కుమార్

**నిర్మల్ టౌన్,సెప్టెంబర్11(,జనంసాక్షి)** గణేష్ నిమజ్జనం సందర్భంగా డమ్మీ తుపాకీ పట్టుకొని డ్యాన్స్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా, నాయుడు వాడలో భాగ్యనగర్ కాలనీకి చెందిన భక్తాంజనేయ గణేష్ మండలి విగ్రహం ముందు పూదరి రంజిత్ తో పాటు మరికొందరు వ్యక్తులు డమ్మీ తుపాకీ పట్టుకొని డ్యాన్స్ చేస్తూ, అక్కడ ఉన్న ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించారు.వారి ప్రవర్తన వలన చుట్టుపక్కల ఉన్న ప్రజలు, నిమజ్జన శోభాయాత్రలో ఉన్న భక్తులు భయభ్రాంతులకు గురై, శాంతి భద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఆపాలని చెప్పిన మాట వినకుండా, వారి విధులను ఆటంకపరుస్తూ దౌర్జన్యానికి పాల్పడ్డారు.ఈ ఘటనపై నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది అని పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# కలెక్షన్‌లలో కింగ్ శ్రీనాగభూషణం విద్యాలయం

## ట్రస్ట్ స్కూలుని లీజుకు నడుపుతున్న మాస్టారు

## విద్యార్థుల ప్రాణాలతో చలగాటం

## పాఠశాల ఆవరణలో విషనాగులు




**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్12(,జనంసాక్షి)** సాక్షాత్తు చదువుల తల్లి క్షేత్రంలో విద్యను ట్రస్ట్ పేరిట బజారు చేస్తున్నారు ఆర్యవైశ్య సత్రం నిర్వాహకులు.ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య సత్రం ట్రస్ట్ ను నిజామాబాదుకు చెందిన ఓ ప్రముఖ వ్యాపారవేత్త దీనిని ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ నిర్వహణలో భాగంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అనే నినాదంతో నాగభూషణ విద్యాలయం ఏర్పాటు చేసి. ఒకటి నుండి పది వరకు విద్యను అందిస్తూ వసతిగృహం ఏర్పాటు చేశారు. ఈ విద్యాలయంలో రేషన్ బియ్యం కొనుక్కునే పేద విద్యార్థుల నుండి ట్రస్టు విరాళాల పేరిట ఫీజులు వసూలు చేస్తున్నారు.ఫీజు రసీదు అడిగితే చందా రూపంలో రసీదు ఇస్తారు. అంతేకాకుండా ఈ ట్రస్టు కు సంబంధించిన భూ వివాదం కూడా ఉంది. బాసర రాజకీయ నాయకుల అండదండలతో ఈ ట్రస్టు నిర్వాహకులు ఫారెస్ట్ కు సంబంధించిన భూమిని కబ్జా చేసినట్లు సమాచారం. ఈ కబ్జా చేసిన స్థలంలో విద్యార్థులకు ఆట స్థలాన్ని ఏర్పాటు చేసి ప్రహరీ గోడను నిర్మించడం జరిగింది. ఈ ట్రస్టుకు సంబంధించి స్కూలు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులకు చార్జీల పేరిట ప్రయివేటు పాఠశాల బస్సులకన్న అధిక మొత్తంలో దండుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ స్కూలుకు సంబంధించిన బుక్ స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ బుక్ స్టాల్ లో విద్యార్థులకు సంబంధించిన స్కూలు డ్రెస్సులు బెల్టు బుక్స్ పెన్సిల్స్, పెన్నులు వాళ్ళు చెప్పిన ధరలకే కొనుగోలు చేయాలి.స్కూల్ బయట ఇతర షాపుల్లో కొనుగోలు చేయనివ్వరు. విద్యార్థుల అడ్మిషన్లు ట్రస్ట్ పేరిట ఉచితంగానే అని నమ్మబలుకుతారు.అడ్మిషన్లు అయిన తర్వాత ట్రస్టుకు చందాల రూపంలో ఇష్టారాజ్యంగా దోపిడీకి పాల్పడు తున్నారని పలువురు వాపోతున్నారు. వసతిగృహంలో మౌలిక సదుపాయాలు ఉండవు.పాములు, తేళ్లు,నిత్యం ఆవరణలో దర్శనమిస్తాయి.తరచూ విద్యార్థులకు పాములు కాటువేస్తాయి.గత రెండురోజుల క్రితం టాక్లి గ్రామానికి చెందిన విద్యార్థి పాముకాటుకు గురై ప్రాణాపాయ స్థితిలో సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ట్రస్ట్ పేరిట విద్యావ్యాపారం చేస్తూ డోనేషన్ల రూపంలో తల్లిదండ్రుల నుండి దోపిడికి పాల్పడుతున్న యాజమాన్యం పై సంబంధిత అధికారులు నాగభూషణం పాఠశాల వైపు కన్నెత్తిచూడకపోవడంపై మండల వాసులు పలుఅనుమానలు వ్యక్తం చేస్తున్నారు.

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగించాలి

## సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య



**నర్సంపేట సెప్టెంబర్ 12 (జనం సాక్షి)** నర్సంపేట మండలంలోని. ఇటుకల పల్లె గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య. శుక్రవారం ఆయన మాట్లా డుతూ దేశంలో మతాన్ని ముందు పెట్టి దేశ రాజకీ యాలను మత భావాలు భావాజాలంపై రాజకీయాలు చేస్తూ ప్రజా సమస్యలను ఈ దేశంలో ఆర్థిక అసమానతలను పెంచిపోసిస్తున్న మత కుల ఆచారా లకు వ్యతిరేకంగా పోరు నడిపినటువంటి సీతారాం ఏచూరి . లేకపోవడం నేటి రాజకీయాలకు తీవ్ర నష్టమని అన్నారు. నేటి రాజకీయాలు కులం మతం డబ్బు మద్యం నడిపిస్తున్నాయని నేటి రాజకీయ వ్యవస్థలో నిరుద్యోగం విద్యా వైద్యం ప్రజల మౌలిక సమస్యలు పెరిగిపోతున్నాయని అందుకనే రాజకీయ వ్యవస్థలు ప్రక్షాళన జరగాలంటే ఈ దేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తప్ప మరొక మార్గం లేదని ఆయన అన్నారు ఈ దేశ పరిస్థితులలో అనేక సందర్భాలలో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలకు సైతం అనేక సలహాలు సూచనలు చేసిన వ్యక్తి ఏచూరి 2004 యూపీఏ ప్రభుత్వం హయాంలో ఆ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ప్రజల కోసం ఉపాధి హామీ చట్టాన్ని పోడు హక్కుల చట్టాన్ని సమాచార హక్కు చట్టాన్ని అనేక రకాలైన ప్రజల అవసరాల కోసం ఉండేటువంటి చట్టాలను తీసుకురావడంలో పాత్ర మరువలేనిదని అన్నారు విద్యార్థి దశ నుండే అనేక ఉద్యమాలకు బీజం వేసిన వ్యక్తి తన జీవితమంతా ప్రజలకే అంకితం చేసినటువంటి వ్యక్తి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగిన పేదల సమస్యల పట్ల కార్మికుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి దేశ ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెట్టడానికి ప్రభుత్వాలకు సైతం అనేక సలహాలు సూచనలు చేసిన గొప్ప మేధావి కేసరిగారని అలాంటి మేధావి ఈ సందర్భంలో లేకపోవడం దేశానికే నష్టమని ఆయన ఆశయ సాధన కోసం పార్టీ నాయకులు ప్రజల సమస్యల కోసం పునరాంకితమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎస్కె అన్వర్ పెండాల సారయ్య గోనె మల్లారెడ్డి బస్కే మొగిలి వనాచారి దేశిని నగేష్ ఇండ్లకుమ్మాలు పిట్టల రవి గోనె కుమార్ కర్నూరి రాజు తదితరులు పాల్గొన్నారు

# సీతారాం ఏచూరి కి ఘన నివాళి

**బచ్చన్నపేట సెప్టెంబర్ 12( జనం సాక్షి):** సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సిపిఎం సీనియర్ నాయకులు రావుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టినప్పటి నుండి చనిపోయేం తవర కు నిబద్ధతగల కమ్యూనిస్టుగా పేద ప్రజల కోసం సరి చేశాసరని అన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధం గా ప్రజా పోరాటాల నిర్వహించాలని ఏచూరికి మనమిచ్చే నివాళి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బోదాసు సుధాకర్. బుర్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు



# దాతల కోరిక మేరకు అన్నదానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 347వ సారి కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన గద్దలపల్లి పోచయ్య చారి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సహకారంతో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టు మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ 347వ సారి అన్నదానం నిర్వహించమన్నారు. యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడంసంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, ఎండీ యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కేశబోయిన రఘు పాల్గొన్నారు.

# వరద నీటిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

- ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఎస్సై ప్రవీణ్ కుమార్ సేవలు శభాష్

**భీమదేవరపల్లి (ఎల్కతుర్తి) 12 (జనంసాక్షి) :** అర్ధరాత్రి వరదలో కొట్టుకుపోతున్న ఓ వ్యక్తిని పోలీసులు ప్రాణాలకు తెగించి కాపాడారు.ఈ సంఘటన,రాత్రి భారీ వర్షాల,వరదల నేపథ్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో గోపాల్ పూర్ జీల్గుల మధ్య వాగులో ఉదయం 3:30 గం. ల సమయంలో గోపాల్ పూర్ గ్రామానికి చెందిన గాజుల రాకేష్,హుజూరాబాద్ మౌంటసరి స్కూల్లో పనిచేస్తున్నాడు.సుమారు నైట్ 3:30 గం ప్రాంతంలో పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లుండగా,రాత్రి భారీ వర్షం కురిసిన వానకు గోపాల్ పూర్ జీల్గుల మధ్య వాగు బీభత్సంగా సాగుతుంది. దాన్ని దాటడానికి ఇంటికి చేరాలా అనే ఆలోచనతో ప్రయత్నించి,మూడో పిల్లర్ దాకా వెళ్ళాడు.ఆ వేగానికి తట్టుకోలేక అరుపులు వేశాడు.అటునుండి అరుపులు వినిపిస్తున్నాయని గమనించి ఓ వ్యక్తి, ప్రమాదానికి గురయ్యాడు. సమయంలో నీరు ఉధృతంగా పొంగిపొర్లుతూ ఉండగా,చిమ్మని చీకటిలో వాగులో పడిపోయాడు.ఉధృతమైన ప్రవాహంలో కొట్టుకుపోతున్న అ వ్యక్తిని చూసిన జీల్గుల రాజు అనే స్థానికుడు వెంటనే అప్రమత్తమై 100 నంబరుకు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో సహా వేగంగా సంఘటన స్థలానికి చేరుకున్నారు.పరిస్థితిని అంచనా వేసి,ప్రాణాలకు సవాల్ విసురుతూ వాగులోకి దిగి తాళ్లు ఉపయోగించి కొట్టుకుపోతున్న వ్యక్తిని పట్టుకుని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.ఆ సమయంలో అక్కడికి చేరుకున్న



గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.క్షణాల్లో జరిగిపోయే ప్రమాదం నుంచి ఆ వ్యక్తిని ప్రాణాపాయంలో ఉన్న మనిషిని కాపాడటం అంటే అసలు సాధారణ విషయం కాదు.పోలీసులు చేసిన సేవలను మేము ఎప్పటికీ మరవలేం,అంటూ గోపాల్ పూర్ జీల్గుల ప్రజలు పోలీసులు చూపిన ధైర్యసాహసాలు చూసి గ్రామస్థులు కృతజ్ఞతా భినందనలు తెలిపారు.

**- గ్రామ ప్రజలు ప్రత్యక్ష స్థానికులు మాట్లాడుతూ..** ఇంతటి వరద ప్రవాహంలో వాగులోకి దిగి,ప్రాణాలు సైతం వెనుకాడకుండా వాగులోకి దిగి ఒక ప్రాణాన్ని కాపాడిన సీఐ పులి రమేష్,ఎస్సై ప్రవీణ్ కుమార్ నిజంగా ధైర్యవంతులని,వారి ఈ సేవ సమాజానికి ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. కాపాడడం నిజంగా పోలీసుల సేవాభావానికి నిదర్శనం.ఇలాంటి సమయాల్లో పోలీసులు ప్రజలకు అండగా నిలుస్తుండటం మాకు ఎంతో ధైర్యం ఇస్తుంది అని పలువురు స్థానికులు పేర్కొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి

- అధికారులు స్పందించి పంచకుంటే బతుకమ్మ పండుగ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనే
- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య.

**తొర్రూరు, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇండ్లను పంపిణీ చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేయటం సరికాదని తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలతో కలిసి రెండు పడకగదుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.నాగయ్య మాట్లాడుతూ, పార్టీ ఆధ్వర్యంలో రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే కేటాయించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు కూడా ఇదిగో రేపు, అదిగో మాపు అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె హామీలు ఇవ్వడం వదిలేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. నాడు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడేవారని, ఇప్పుడు అధికారులు కూడా నిజాలు మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. ఇటీవల రెవెన్యూ డివిజన్ అధికారిని కలిస్తే వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానని తొర్రూరు పార్టీ మండల కమిటీకి హామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నెరవేర్చుకోకపోతే



డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల అందరినీ కలుపుకొని బతుకమ్మ పండుగ ఈ డబుల్ బెడ్ రూముల్లోనే జరుపుకొని బతుకమ్మ పండుగకు రాజకీయ నాయకులను, అధికారులను ఆహ్వానించి నూతన గృహప్రవేశ ఆతిథ్యాన్ని మీకు అందజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ బతుకమ్మ పండుగకు మా కార్యాచరణ ఏమిటో చూపిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, మార్క సాంబయ్య, డోనక దర్గయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, కొండ సంపత్, సూర యాకయ్య, వరలక్ష్మి, శోభ, షమీనా, శ్రీలత, అరుణ, స్వరూప, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు

**చిట్యాల సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మండల కేంద్రంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్ లిస్ట్ చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలు శుక్రవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రజినీకాంత్ పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పుట్టినప్పటినుంచి చనిపోయేంతవరకు నిబద్ధతగల కమ్యూనిస్టుగా ప్రజల కోసం పనిచేశారని అన్నారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న మద్రాసులో జన్మించారు. హైదరాబాద్ ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసి విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొని రెండుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ భూక్య నవీన్, కొమురయ్య, సారయ్య, కల్పన, రాజ్ కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి అత్య పాత్యా పోటీలకు ఎంపికైన జిల్లా క్రీడాకారులు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఇటీవల మందమర్రి మండలం ఆర్కేపీ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అత్య పాత్యా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ,జిల్లా స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికవడం అభినందనీయమని క్రీడా నిర్వాహక అద్యక్షులు గాండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి ఉప్పలయ్య అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను వారు ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈ నెల 19 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు మహారాష్ట్ర బుల్ధానాలో జరిగే పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులను సత్కరించిన వారిలో సంతోష్, విశాల్, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# 16, 17న చెన్నారావుపేట, నెక్కొండ జోనల్ ఎస్‌జిఎఫ్ఐ క్రీడలు

**- ఎస్‌జిఎఫ్ఐ జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న.**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** చెన్నారావు పేట, నెక్కొండ మండలాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) జోనల్ స్థాయి క్రీడలు చెన్నారావుపేటలోని సిద్ధార్థ హైస్కూల్లో ఈ నెల 16, 17వ తేదీలలో నిర్వహిస్తున్నామని ఎస్‌జిఎఫ్ఐ జోనల్ సెక్రెటరీ వీరగోని స్వప్న శుక్రవారం తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్ 14, అండర్ 17 బాల బాలికల క్రీడా పోటీలు, ఎంపికలు నిర్వహిస్తున్నందున రెండు మం దలాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను తప్పని సరిగా క్రీడ ల్లో పాల్గొనేలా చొరవ తీసుకోవాలని కోరారు. క్రీడల ప్రారంభ కార్యక్ర మం 16వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 9493437293 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

# ఎంపీడీవోను శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలం నూతన ఎంపీడీవోగ బాధ్యతలు చేపట్టిన మమతను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడు అందుబాటులో ఉండాలని న్యాయం జరిగే విధంగా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూరు దేవస్థాన చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి , సీనియర్ నాయకులు గుర్రపు బాలరాజు, దిడిగ రమేష్ , గోలి బుచ్చిరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, కొన్నె గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధిరాములు, ఉప్పలయ, సత్తయ్య. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్ పర్సన్‌ను పరామర్శించిన నాయకులు




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప రమేష్ తండ్రి మాదరబోయిన రాజం ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పెద్దకర్మకు హాజరై రాజం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్, మాజీ కౌన్సిలర్ డబ్బేట రమేష్, నాయకులు దావ రమేష్, బండి లక్ష్మణ్, కృష్ణ, లలిత్ పాల్గొన్నారు.

# కన్నాల పంచాయతీని మున్సిపాలిటీలో విలీనం చేయొద్దు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి):** కన్నాల గ్రామపంచాయతీని బెల్లంపల్లి మున్సిపాలిటీలో విలీనం చేయొద్దని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు వినతిపత్రం అందజేశారు. కన్నాల గ్రామ ప్రజలు 80% మంది ప్రజలు 100 రోజుల ఉపాధి హామీ పనిపైన ఆధారపడి జీవిస్తున్నారని, మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఉపాధి హామీ పథకం వర్తించదని, కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని పేద ప్రజలకు జీవనోపాధి చాలా ఇబ్బంది అవుందని అన్నారు. అందుచేత కన్నాల గ్రామపంచాయతీని బెల్లంపల్లి మున్సిపాలిటీలో కలపవద్దని వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి, మాజీ సర్పంచ్ మంద అనిత, యూత్ కాంగ్రెస్ నాయకులు బమండ్లపల్లి భరత్, మాజీ ఉపసర్పంచ్ గోగార్ల రాజేశం, మాజీ ఉపసర్పంచ్ గుండారపు చంద్రమౌళి, నాయకులు అసంపల్లి నర్సయ్య, మంతెన కిరణ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల బాధ్యతల స్వీకరణ

- తహసిల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిపిఓలు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** గ్రామ పాలన అధికారులు (జిపిఓ) శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి తమ బాధ్యతలను తీసుకున్నారు. ఈ మేరకు ఆయన వారికి శుభాకాంక్షలను తెలిపారు. జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు చెన్నారావుపేట గ్రామానికి విజయ్ శంకర్, ఉప్పరపల్లి కి అశోక్, పాపయపేట 1 కు నరేందర్, పాపయ్యపేట 2 కు వీరన్న, అమీనాబాద్ 1 కు రాజు, అమీనాబాద్ 2 కు రాజేందర్, లింగాపురం కు రవీందర్, అక్కల్ చెడకు నరసింహస్వామి, లింగగిరికి అంకూస్, ఎల్లయ్యగూడెంకు రాకేష్, జల్లికి చిరంజీవి, కోనాపురం గ్రామానికి బుచ్చయ్యలు బాధ్యతలను తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## అది కర్మయోగి గిరిజనులకు వరం లాంటిది

**నెరడిగొండ సెప్టెంబర్12(జనంసాక్షి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆది కర్మ యోగి అభ్యాన్ కార్యక్రమం గిరిజన ప్రజలకు వరం కానుందని బ్లాక్ మాస్టర్ ట్రేని జాదవ్ తానజీ పేర్కొన్నారు. శుక్రవారం రోజున అది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మండలంలోని లింగట్ల గ్రామ పంచాయతీలోని నంద్యా తాండలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామంలోని మౌలిక సదుపాయాల కొరత వనరులను బ్లాక్ మాస్టర్ ట్రైనీ జాదవ్ తానాజీ గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ ప్రజలకు వరం లాంటిదని, నంద్యాతాండను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తగిన కార్యచరణను రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మాస్టర్ ట్రెని జాదవ్ తానాజీ ప్రకాష్ జీపీ సెక్రటరీ ఏఈఓ గజేందర్ ఉపాధ్యాయులు పి మోతిలాల్ రాములు అంగన్వాడీ టీచర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదు



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :**వీర తెలంగాణ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపికి లేదని, తెలంగాణలో ఏ పల్లెకు పోయినా ఎర్ర జెండా చరిత్ర ఉంటుందని, వాస్తవ చరిత్రను నేటి యువత అధ్యయనం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండలంలోని అక్కపెల్లిగూడెం, కోమటి గూడెం గ్రామాలలో శుక్రవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్స వాల సందర్భంగా సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరణ, కరపత్ర పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఆనాడు భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గురించి మాట్లాడే అర్హత బిజెపి పార్టీకి లేదని అన్నారు. కామ్రేడ్ పుచ్చల పల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, దేవుళ్ళపల్లి వెంకటేశ్వర్లు, మల్లు స్వరా జ్యం, భీమ్ రెడ్డి నంసింహారెడ్డి, నల్ల నరసింహులు, మద్దికాయల ఓంకార్,ఎసి రెడ్డి నరసిం హారెడ్డి, చిట్యాల ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, దర్శ్య నాయక్ తదితర కమ్యూనిస్టు నాయకుల నాయ కత్వంలో ఎర్రజెం డా చేతబూని ప్రజలు తిరుగుబా టు చేశారని అన్నారు. ఆ పోరాట ఫలితంగా తెలంగాణలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని గ్రామాలు గ్రామ స్వరాజ్యాలుగా ఏర్పడ్డాయన్నారు. ఈ నెల 17వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షి కోత్స వాల ముగింపు బహిరంగసభ ఉంటుందని ఈబహిరంగసభకు ముఖ్య అతిథిగా సిపిఎం అఖిల భారత కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ, రాష్ట్ర నాయకులు హాజరవుతారని, ప్రజలు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యార మోహన్, ఈదునూరి యాకయ్య, పోలాసు పద్మాకర్,మేడిద కుమార్, మారబోయి న మల్లయ్య, కూస అశోక్,పల్లెపు రవి, కొడెపక యాద గిరి, గొట్టం వెంకటయ్య, యర కుమార్, కోమురెల్లి, యర భూపాల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ ఐ.టి.ఐ లలో అడ్మిషన్‌ల దరఖాస్తులు ఆహ్వానం

- ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ బాబు



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ప్రైవేటు ఐటిఐ కళాశాలలో వివిధ రకాల గ్రేడుల లో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు నింపబడతాయని ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్‌సి పాసైన అభ్యర్థులు తేది. 01.08. 2025 తేదీ నాటికి 14 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని ఆసక్తి ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని వారు అన్నారు, వాక్ ఇన్ అడ్మిషన్ కు నేరుగా హాజరు కావచ్చని 1,2,3 దశలలో ఏటీసీ ఐటిఐ ప్రైవేటు ఐటిఐ లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని అట్టి ఐటిఐ లలోనూ ప్రవేశాన్ని పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐటిఐ ఎటిసి ప్రైవేట్ ఐటిఐ లలో ప్రవేశానికి వెళ్లవచ్చునని ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారందరూ కూడా వాక్ ఇన్ అడ్మిషన్కు అర్హులు అన్నారు. వెరిఫికేషన్ చేసుకున్నా చేసుకొని వారు కూడా అర్హులన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అడ్మిషన్ కోసం https://iti.telangana.gov.in వెబ్సైట్ అడ్రస్ ను సంప్రదించాలన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు స్వీకరించబడిన దరఖాస్తులను వాక్ఇన్ అడ్మిషన్ కోసం పరిశీలన లోకి తీసుకుంటారని తర్వాత వచ్చినవి తదుపరి రోజుకు స్వీకరించబడతాయని అన్నారు. 1,2 దశ లలో అడ్మిషన్లలో సీట్లు పొందిన అభ్యర్థులు ఇతర ఐటిఐ లలో వెళ్లడానికి ఎంపికలను సమర్పిం చాలని స్లైడింగ్ ద్వారా అడ్మిషన్ పొందిన అభ్యర్థు లు సవరించిన కేటాయింపులకు వెళ్లాలన్నారు. ప్రత్యేక ఐటిఐల లో అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు సంబంధిత ఐటిఐ లకు నేరుగా హాజరు కావాలన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు మాత్రమే ఈ అవకాశం కలదని అన్నారు. ప్రభుత్వ ఐటిఐ/ ఏటిసి ప్రైవేటు ఐటిఐ లలో సీట్ల లభ్యతను బట్టి ప్రతిరోజు ఉదయం అప్డేట్ చేస్తామ న్నారు. అభ్యర్థి తమకు ఆసక్తి ఉన్న ట్రేడ్లలో ఆరోజు ఖాళీలు అందుబాటులో ఉన్న చోటుకు హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అడ్మిషన్ ప్రక్రియ మొత్తం తేదీ 15. 9. 2025 నుండి 30.9. 2025 మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు తేదీ 12.9.2025 నుండి స్వీకరిం చబడతాయని ప్రిన్సిపాల్ బాబు పేర్కొన్నారు.

# పిడుగు వేసి 94 గొర్రెలు మృతి

- ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపార్లు

**మహదేవపూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబటిపేల్లి గ్రామానికి చెందిన గొరేల కాపర్లు గొర్రెలను మేత మేపుకొని గొర్రెల మందను పెద్దంపేట శివారులోని గోదావరి సమీపమున ఇసుక మెటల్ పై పడుకోబెట్టినారు. గురువారం రాత్రి సమయంలో ఉరుముల మెరుపులతో భారీ వర్షం కురియడంతో గొర్రెల మందపై ఆఖస్మికంగా పిడుగు వేసి 94 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినవని గొర్రెల యజమానులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న మండలంలోని తాసిల్దార్ రామారావుకు జిల్లా వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి. మహదేవపూర్ వెటర్నరీ డాక్టర్ రాజబాబు గొర్రెలు మృతి చెందిన సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా తో పాటు పోస్టు మార్టం నిర్వహించి జెసిబి ద్వారా గోతి తీసి పూడ్చి పెట్టినట్లుడాక్టర్ రాజబాబు తెలిపారు. పిడుగు వేసి గొర్రెలు మృతి చెందిన కాపర్లు కాట్రేవుల కత్తెరసాల. కళ్యాణ్ ఆదిరెడ్డి. మల్లేష్ , పున్నంచందర్. శ్రీశైలం. రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని గొర్రెల యజమానులతో పాటు గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ జగన్మోహన్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి . వెటర్నరీ సిబ్బంది. గొర్రెల యజమానులు. ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు.



# మరింత గొప్పగా దసరా ఉత్సవాలు నిర్వహించాలి



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** ప్రతిసారి లాగానే ఈ సారి కూడా వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానంలో దసరా ఉత్సవాలను మరింత ఉత్సాహంగా గొప్పగా నిర్వహించాలని కమిటీ బాధ్యులు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కరీమాబాద్ ఆదర్శ ట్రస్ట్ భవన్లో ఉత్సవ కమిటీ సమావేశం అధ్యక్షులు నాగపూర సంజయ్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కోశాధికారి మండ వెంకన్న ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు గత ఏడాది లాగా ఈసారి కూడా ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ఉపాధ్యక్షులు గోనె రాంప్రసాద్, దామెరకొండ వెంకటేశ్వర్లు, ఓగిలిశెట్టి అనిల్ కుమార్, , కార్యదర్శులు పూదరి అజయ్, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, సందీప్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఓడేడు వాగు బ్రిడ్జి నిర్మాణం ప్రజల కలగానే మిగిలిపో

- తుంది సిపిఐ ఎంఎల్. జయశంకర్ జిల్లా కార్యదర్శి

మారపల్లి మల్లేష్

**టేకుమట్ల సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రెండు జిల్లాల ప్రజలు అటు పోవాలన్నా ఇటు రావాలన్నా ప్రాణాలు అరిచేతుల పెట్టుకో వాల్సిందే ఓడేడు గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు విస్తృతంగా రావడంతో ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు అందులోనే ఉండిపోయినవి మానేరు వాగును సందర్శించడం జరిగింది . 2016 సంవత్సరంలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సరిపడే బడ్జెట్ లేక పాలకుల నిర్లక్ష్యం మూలంగా మధ్య లోనే ఆగిపోయినది బ్రిడ్జి పూర్తి కాలేదు రెండు జిల్లాల ప్రజలు రాకపోకలు ఇబ్బ oదులు ఇబ్బందులు పడుతున్నారు ప్రతి వర్షాకాల సీజన్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సిందే ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించకుండా ఉన్నాయి . ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమైన రెండు జిల్లాల పాలకులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తా ఉన్నాను జిల్లా ఉన్నతాధికారులు సందర్శించినారు తక్షణమే ప్రభుత్వాన్ని నివేదిక పంపి బ్రిడ్జి పనులు ప్రారంభించే.దిశగా ప్రజల నెరవేర్చాలని ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలనిఅన్నారు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల డైలీ వేజ్ వర్కర్స్ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి

- జేఏసీ డిమాండ్




**ఏటూరునాగారం,సెప్టెంబర్ 12(జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల కు పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 64 ను నిలిపివేయాలని రాష్ట్రవ్యాప్తంగా జేఏసీగా ఏర్పడి తలపెట్టిన నిరవధిక సమ్మెను సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్ ముఖ్యఅతిథి గా హాజరై సమ్మెను ప్రారంభిస్తూ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల ను, కాంటిన్జెన్సీ, పార్ట్ టైం వర్కర్లకు గత మూడు సంవత్సరాలకు పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తూ ఇప్పుడు 2021 జూన్ 15న విఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ వేతనాలు చెల్లించాలని మౌలిక ఆదేశాలు ఇవ్వడం ఫలితంగా వేతనాలు పెద్ద ఎత్తున తగ్గే అవకాశం ఉందని రోజు రోజుకు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్ డిజిల్ ధరలు తగ్గుతున్నాయా ? పెరుగుతున్నాయా ? ఈ ప్రభుత్వ ప్రతినిధులు ఈ రాష్ట్రం లో ఉంటున్నారా ఇతర దేశాల్లో ఉండి పరిపాలన కొనసాగిస్తున్నారా అర్థం కావడం లేదని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. ఒకవైపు ప్రతిదీ రోజు రోజుకు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచేది పోయి రావలసిన బెనిఫిట్స్ కల్పించేది పోయి వేతనాల్లో కోతలు పెడతామని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో లు అమలు చేయాలనుకోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గు చేటన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జీవో నెంబర్ 64 రద్దుచేసి గతంలో రాగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని, 2014 లో నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 212 ను అమలుపరచాలని, ప్రభుత్వం తార్చర్యం చేయకుండా వెంటనే స్పందించి డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో డైలీ వేజ్ వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని దావుద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ నాయకులు కొప్పుల కమల, సిహెచ్ సమ్మక్క, జి సంతోషా, పి లక్ష్మి, జి సత్యం లతోపాటు మూడు హాస్టల్లో వర్కర్లు పాల్గొన్నారు.

# అత్తను హత్య చేసిన హంతకుడు (అల్లుడు) అరెస్టు

**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 12(జనంసాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లో ని వీఆర్కే పురం గ్రామం లో ఇప్పల గూడెం లో కొండ గొర్ల విజయ్ కుమార్ అనే వ్యక్తి తన మేన అత్తను హత్య చేసిన కేసులో అరెస్టు చేసిక్రిమినల్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ ముత్యం రమేష్ తెలిపారు.పోలీసులు వివరాల ప్రకారం కొండ గొర్ల విజయ్ తండ్రి సమ్మయ్య, వయసు( 30)కులం నేతకాని, మద్యానికి బానిస అయి మద్యం త్రాగటానికి డబ్బులు లేక తన మేన అత్త కొండ గొర్ల ఎల్లమ్మ తండ్రి నరసయ్య, వయసు( 60)కులం నేతకాని, అనే మహిళా ను గొడ్డలి తో నరికి హత్య చేసి, దొరకకుండా తిరుగుతూ ఉండటం తో పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నారు. గ్రామం లో పంచుల సమక్షంలో నిందితున్ని విచారించగా నాపేరు కొండ గొర్ల విజయ్ కుమార్, తండ్రి సమ్మయ్య, కులం నేతకాని, నేను మద్యానికి బానిస అయి పని పాట లేకుండా తిరుగుతూ ఉండేవాడిని, తల్లిదండ్రులు ఒక్కడినే కుమాడిని, ఐదుగురు చెల్లెలు ఉన్నారని, తెలిపారు. మద్యం త్రాగటానికి మా మేన అత్తను డబ్బులు అడిగాను ఆమె ఇవ్వకుండా నిరకరించడంతో ఆమె గొడ్డలి తో నరికి హత్య చేశానని ఒప్పుకున్నాడు.సమాచారం తెలుసు కున్న పోలీసులు పంచుల సమక్షంలో నిందితున్ని పట్టుకొని విచారించగా పైన చెప్పిన విషయాలు చెప్పి మృతరాలిని చంపటానికి ఉపయోగించిన గొడ్డలి, అతని నాన్న ఫొటో దాచిన స్థలాన్ని చూపగా పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితున్ని జ్యుడిషియల్ రిమాండ్ పంపినట్లు తెలిపారు.



# సిఎం సహాయ నిధి చెక్కులను

## అందజేసిన ఆడే గజేందర్



**నెరడిగొండ సెప్టెంబర్12(జనంసాక్షి):** బీముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం ఆని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆడే గజేందర్ అన్నారు.శుక్రవారంఅనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు.బోథ్ మండలనికి చెందిన పద్మావతికి రూ.55000 నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన షేక్ హకీమ్ రూ. 17,500 రోల్ మామడ గ్రామానికి చెందిన ఆత్రం కామిని భాయ్ రూ. 30,000 రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యకుడు ఆడే వసంత్ రావు, కుమారి పీఏసీ ఎస్ చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ వకీల్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆత్మ డైరెక్టర్ సింగరపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, కళ్లెం నారాయణ రెడ్డి, మురళి గౌడ్, మౌలానా, గజ్జల అశోక్, జాదవ్ గణేష్ తదితరులున్నారు.

# క్రీడలో గెలుపోటములు సహజమే



**నెరడిగొండ, సెప్టెంబర్12(జనంసాక్షి):** ఓటమి విజయానికి తొలి అడుగు అని బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో గత 3 రోజుల నుంచి జరుగుతున్న ఎమ్మెల్యే కప్ సాఫ్ట్ బాల్ టౌర్నమెంట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు ఆదిలాబాద్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన సొంత నిదులతో నగదుతో పాటు ట్రోఫీలను గెలుపొందిన జట్లకు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలో గెలుపోటములు సహజమే,ఓటమి విజయానికి తొలి అడుగుగా భావించి మళ్లీ జరిగే పోటీలలో గెలుపొందాలని ఓడిపోతేనే అనుభవం తోడవుతుందని అన్నారు. సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో బుగ్గరం విద్యార్థినిలు మొదటి బహుమతి,నెరడిగొండ బాలికలు రెండవ బహుమతి సాధించగా బాలుర జట్లు నెరడిగొండ మొదటి రెండవ బహుమతి సాధించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, సాఫ్ట్ బాల్ సెక్రటరీ గంగాధర్,బుగ్గారాం గురుకుల ప్రిన్సిపల్ కృష్ణవేణి, పిడీలు పిటిలు క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లడ్ కెనాల్ని పరిశీలించిన కాంగ్రెస్ నేతలు



**వాజేడు సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** పాలెం వాగు ఫ్లడ్ కెనాల్ను శుక్రవారం కాంగ్రెస్ నేతలు వాజేడు లోని ఆరు గుంట పల్లి వద్ద పరిశీలించారు. వెంకటాపురం మండలం పాలెం వాగు కెనాల్ ను వాజేడు మండలం లోని అరుగుంటపల్లి నుండి కొత్తచెరువు కి మలిస్తే మూడు గ్రామాల గిరిజన రైతులకు సుమారు 1000 ఎకరాల సాగుకు నీరు ఉపయోగపడుతుందని నేతలు అన్నారు. దీనికి ప్రభుత్వం నుండి కోటి రూపాయలు మంజూరు చేయించడానికి భద్రాచలం ఎమ్మెల్యే దృష్టికి నేతలు తీసుకెళ్లన్నట్లుగా తెలిపారు. మూడు గిరిజన గ్రామాల రైతులకు ఈ కెనాల్ ద్వారా నీరు రైతుల పంటలకు నష్టం కలగకుండా కాపాడవచ్చు అని వారు స్పష్టం చేశారు. అధికారులు దీనిపై దృష్టి సారిస్తే తక్కువ మొత్తంతో ఎక్కువ ఎక్కువమంది రైతులకు సాగు చేసుకోవడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, శ్రీరాముల రమేష్, పశువుల లక్ష్మణ్, చిట్టెం గాంధీ,,కోరం నర్సయ్య, తుమ్మ చందర్రావు,తుమ్మ వేణు,చింత శ్రీరాములు తదితరులు ఉన్నారు.

# పిల్లలకు చట్టాల అవగాహన కోసమే బాలసభ

## – జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12(జనంసాక్షి):** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పది రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలసభ కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ హర్షిత పాల్గొని మాట్లాడారు. పిల్లలకు పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, హెల్ప్ లైన్ నెంబర్స్ 1098, 181, 14567, 1930ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సఖి కేసు వర్కర్ తిరుమల, స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా కవులను గుర్తించాలి



**నిర్మల్ రూరల్,సెప్టెం బర్12( జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ జిల్లా కవులను గుర్తించాలని జిల్లా కవులు,రచయితలు తెలిపారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ జిల్లాలో వచన కవిత్వం, పద్య కవిత్వం, వ్యాసాలు,కథలు, కథానికలు ,తాత్విక వ్యాసాలు రాసిన చేయి తిరిగిన కవులు రచయితలు ఎంతో మంది ఉన్నారన్నారు .వారి రచనలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రసిద్ధి చెందాయని తెలిపారు. అంతేకాకుండా ఎక్స్ రే, రంజని కుందర్తి,సినారే అవార్డులు అందుకున్న కవులు జిల్లాలో ఉన్నారని తెలిపారు.గత నాలుగు దశాబ్దాలుగా సాహిత్యాన్ని శ్వాసగా చేసుకొని రచనలు రాస్తున్నారని,ప్రభుత్వం వీరిని గుర్తించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఒకటి,రెండు పుస్తకాలు రాసిన కవులను ఆదరిస్తున్నారే తప్ప దశాబ్దాలుగా ఎన్నో పుస్తకాలను రాసిన వారిని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మమ్మల్ని వెనుకబడిన జిల్లా వాసులుగా అవార్డుల కమిటీ చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లా పోరాట యోధుల గడ్డ అని ,ఈ జిల్లాను ప్రభుత్వం పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎంతోమంది కవులు, రచయితలు ఉన్న గుర్తింపు లేదని,ఇప్పటికైనా అవార్డుల కమిటీ దృష్టి పెట్టాలని కోరారు.రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ జిల్లా కవులను పరిగణలోకి తీసుకొని గద్దర్,దాశరథి అవార్డులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కవులు,రచయితలు డాక్టర్ దామెర రాములు,డాక్టర్ కృష్ణంరాజు,నేరెళ్ల హనుమంతు,తదితరులు పాల్గొన్నారు

# మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల రిమాండ్



**పాలకుర్తి, సెప్టెంబర్ 12(జనంసాక్షి)** మండలంలోని ఓ మహిళను హత్య చేసిన ఘటనలో ముగ్గురిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్లో సీఐ జానకీరాంరెడ్డితో కలిసి ఏసీపీ అంబటి నర్సయ్య ఘటన కేసు వివరాలను వెల్లడించారు. ఏసీపీ నర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని పెద్దతండా (కే) గ్రామానికి చెందిన బాదావత్ లక్ష్మీ, వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవిస్తోంది. ఆమె భర్త తిరుపతి 20 ఏండ్ల క్రితం మృతి చెందాడు. ఈ దంపతులకు కూతురు సంగీత ఏకైక సంతానం. దుబ్బతండా (ఎస్పీ) గ్రామానికి అటో డ్రైవర్ బానోతు వీరన్నను సంగీత ప్రేమించి 2020 లో పెళ్లి చేసుకుంది. ఈ విషయంలో తల్లి వ్యతిరేకించినప్పటికీ సంగీత వీరన్నను వివాహం చేసుకుంది. చివరికి అవివాహానికి సమ్మతి తెలిపి తనకు ఉన్న భూమిలో 25 గుంటల భూమి విక్రయించి కట్నం కింద రూ.3 లక్షలు, 8 తులాల బంగారం ఇచ్చింది. కట్నం ఇవ్వగా మిగిలిన రూ.5 లక్షలు జీవన అవసరాల నిమిత్తం తన వద్ద ఉంచుకుంది. మృతురాలు లక్ష్మీకి జనగాం శివారు బాణాపురంలో ప్లాట్, తండాలో 20 గుంటల వ్యవసాయ భూమి ఉంది. దానిపై కుమార్తె కన్ను పడింది. పలు మార్లు పట్టా చేయాలని తల్లిని అడిగింది. దానికి ఆమె నిరాకరించింది. దీంతో ఎలాగైనా భూమిని దక్కించుకోవాలని దురుద్దేశంతో తల్లిని హత్య చేయాలని స్కెచ్ వేసింది. ఈ విషయాన్ని భర్తతో చర్చించింది. భర్త వీరన్న సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలం నార్సింగ్ తండాకు చెందిన తన స్నేహితుడు భూక్యా సామ్రాట్ తో కలిసి హత్యకు ప్రణాళిక రచించాడు. దానికి గాను సామ్రాట్ కు రూ.50 వేలు ఇచ్చేందుకు అంగీకరించాడు. హత్య చేయాలని నిర్ణయించుకున్న ముగ్గురు ఈ నెల 9న అర్ధరాత్రి పెద్దతండా (కే) గ్రామానికి చేరుకొని నిద్రలో ఉన్న లక్ష్మీ ముఖంపై దిండు అదిమి పెట్టి శ్వాస ఆడకుండా చేసి హత్య చేశారు, తదనంతరం హైదరాబాద్ కు పారిపోయారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి నేనావత్ చెంద్యా ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండు తరలించారు. కేసు చేదించడంలో పనిచేసిన సీఐ జానకీరాంరెడ్డి, ఎస్సై పవన్ కుమార్, సిబ్బందిని ఏసీపీ నర్సయ్య అభినందించారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్ష సమావేశం

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 12(జనంసాక్షి).**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షా సమావేశాన్ని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు, ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆర్బిఎస్కె ప్రోగ్రాం వైద్యాధికారులకు నిర్వహించి, వారిని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, ఈనెల 17వ తారీకు నుండి అక్టోబర్ రెండవ తారీకు వరకు "స్వస్తు - నారి, స శక్తి పరివార్ అభియాన్" కార్యక్రమము నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమం లో స్పెషలిస్ట్ డాక్టర్లతో కంటి ఇ ఎన్ టి, చర్మ, డెంటల్ గైనిక్ మరియు సైక్రియాసిస్ట్ డాక్టర్ లతో మెనిస్ట్రియల్ హైజిన్ పోషకాహారము టిబి రక్తహీనత తో బాధపడుతున్న కిషోర్ బాలికలు మరియు స్త్రీలకు ఓరల్ బ్రెస్ట్ సర్వైకల్ క్యాన్సర్ లకు టీబీ వచ్చే అవకాశం ఉన్న స్త్రీలకు స్క్రీనింగ్ లు చేయబడతాయని, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించబడతాయని, వ్యాధి నిరోధక టీకాలు కూడా ఈ కార్యక్రమంలో ఇవ్వబడతాయని తెలిపారు. సర్వీసులు క్షేత్రస్థాయిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, వైద్యాధికారులు మరియు సూపర్వైజర్ లు పర్యవేక్షించినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి ములుగు జిల్లా ముందు వరుసలోకి రావడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎప్పటికప్పుడు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమీక్ష సమావేశాలను నిర్వహించాలని, వైద్యాధికారులు సూపర్వైజర్ లను, సమన్వయ పరచుకొని, పటిష్టమైన ప్రణాళికలు తయారు చేసుకొని, అమలు తీరును తెలుసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనిచేయని సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు మరియు శ్రీముఖాలు జారీ చేయాలని వైద్యాధికారులకు తెలిపారు. జాతీయ తల్లి మరియు పోషకాహార కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదును 100% చేయాలని, అబార్షన్లు ఏయే ఉప కేంద్రాలలో ఎక్కువగా అవుతున్నాయో, వాటి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి పంపించాలని, ఎక్కువ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో అయేటట్లు చూడాలని, వైద్య అధికారులను కోరారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో షెడ్యూల్ ప్రకారం పిల్లలందరికీ సరైన టైంలో టీకాలు ఇవ్వాలని, టీకాలు తీసుకున్న పిల్లల వివరాలను యు- విన్ పోర్టల్, మరియు ఎంసిహెచ్ పోర్టర్ లో అప్డేట్ చేయాలని, జాతీయ అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో మధుమేహము, హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్ నాలుగో విడత స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. టీబి ముక్త్ భారత్ వందరోజుల కార్యక్రమంలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆపై వారికి తెమడ పరీక్షలు మరియు ఎక్స్రే పరీక్షలను చేయించాలని, లేనియెడల టిబి గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కాబట్టి, అది తొందరగా ఇతరులకు వ్యాప్తి చెందుతుందని, అందుకే తొందరగా గుర్తించి చికిత్స అందించి టీబి వ్యాప్తిని అరికట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, సూపర్వైజర్ సురేష్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్ హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో వీఆర్వో వ్యవస్థ పునరుద్ధరణ



**భీమదేవరపల్లి సెప్టెంబర్: 12(జనం సాక్షి)** గత ప్రభుత్వంలో రద్దైన వీఆర్వో వ్యవస్థను ప్రస్తుత ఈ ప్రభుత్వం మళ్లీ అమలు చేయడం ప్రారంభించింది.ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాల యంలో మండల తహసీల్దార్ రాజేష్, నయాబ్ తహసీల్దార్ సూర్యం పర్యవేక్షణ లో వీఆర్వోలు విధుల్లో హాజరయ్యారు. వంగర విఆర్ఓ ఎం.సంపత్, మల్లారం ఎండి రషీద్, భీమదేవరపల్లి సారంగపాణి,ఓ. అనూష కొప్పూరు,కే.జ్యోతి కొత్తపల్లి,తిరిన్ పాట్రిచ్ ముస్తఫాపూర్, ఎన్.శ్రీనివాస్ కొత్తకొండ, కే శ్రావణ్ ముల్కనూర్,8 గ్రామాలలో బాధ్యతలు స్వీకరించినట్లు తహసిల్దార్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేష్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలతో రైతులతో అనుసంధానం కలిగి ఉండాలని,ప్రజా సమస్యలు ముఖ్యంగా భూసంబంధిత సమస్యలపై పర్యవేక్షణ చేసి విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అలాగే ఎలాంటి భూసంబంధిత ఇబ్బందు లు తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆయన వీఆర్వోలకు సూచించారు. ఈ పునరుద్ధరణతో గ్రామ స్థాయిలో ప్రజలకు సత్వరమే సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 12(జనంసాక్షి).**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు మండలం దేవగిరిపట్నం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ, మోటర్ వెహికిల్ చట్టం గురించి, బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి, బాలకార్మికుల చట్టాల గురించి వివరించారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ పోక్సో చట్టాల గురించి, ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం గురించి వివరించి, విద్యార్థులు కష్టపడి చదివి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలని మరియు ఉచిత న్యాయం ఎలా పోందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏజిపి బాలుగు చంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు ఇ సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఏ రామకృష్ణ, ఏ సంపత్, ఆర్ లక్ష్మణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి :సీఐ అనుముల శ్రీనివాస్



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 12(జనంసాక్షి).**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అప్పుడే ఆరోగ్యకరమైన సమాజం నిర్మితమవుతుందని సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి క్రీడా పాఠశాలల క్రీడలను శుక్రవారం సిఐ శ్రీనివాస్ ఎంఈఓ మల్లయ్య తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ క్రీడల లో విద్యార్థులు 200 మంది అండర్ 14, అండర్ 17 విభాగాలలో బాలికలు, బాలురు సెలక్షన్ కోసం పోటీలు పడ్డారు.ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్ మాస్టర్ వాసం సాంబాశివరావు, క్రీడల సెక్రటరీ సిహెచ్ రమేష్, పిడి లు మున్వర్, పద్మశ్రీ, రవి, స్వరూప, పృద్వి, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌరారంవాగు పై వంతెన నిర్మాణం ఎన్నడో....!

- రెండు గ్రామాల మధ్య పూర్తిగా నిలిచిన వాహనాల రాకపోకలు
- వరద నీటితో రైతన్నలకు తప్పని తిప్పలు



**మంగపేట సెప్టెంబర్ 12(జనంసాక్షి):** మండలంలోని కొత్తూరు మోట్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గౌరారంవాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ వరద దాటికి కొత్తూరుమోట్లగూడెం, బొంబాయిగూడెం రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. శుక్రవారం బొంబాయిగూడెం గ్రామ రైతులు తమ పంటలకు అవసరమయ్యేటువంటి యూరియా, ఇతరత్రా పురుగు మందులను తరలించేందుకు తీవ్ర అవస్థలకు గురయ్యారు. గతంలో గౌరారంవాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగుపై నిర్మించినటువంటి కాజ్వే పూర్తిగా కొట్టకపోగా అధికారులు ప్రమాద స్థలం అని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. కానీ శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టకపోవడంతో అప్పటినుండి రైతన్నలకు, ఇతరత్రా అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు వాపోయారు. గత వర్షాకాలంలో అధికారులు వాగు పై వంతెన నిర్మాణం కోసం ఎస్టిమేషన్ వేశారని గ్రామస్తులు తెలిపారు. కానీ నేటి వరకు కూడా ఎటువంటి నిర్మాణ పనులను చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుపై ఉన్న కాజ్వే పూర్తిగా కొట్టుకపోవడంతో రైతన్నలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు వాపోయారు. పంటకు సంబంధించిన ఎరువులను తరలించాలంటే వాగుకు ఇటువైపున ఒక వాహనం.. వాగుకు అటువైపున ఒక వాహనం (ట్రాక్టర్) పెట్టి వరద నీటిలోనే ఎరువులను మోసుకుంటూ వెళ్లి వాహనంలో వేసి తరలిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గౌరారం వాగు పై వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు.

# జిఎం కార్యాలయం ముందు బిఎంఎస్ యూనియన్ ధర్నా




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాతాడి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జూలై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు దేశవ్యాప్త ఆందోళనలు,ప్రజా ఉద్యమాలు చేస్తూ కార్మికులను, కాంట్రాక్ట్ కార్మికులను,ప్రభావిత గ్రామాల ప్రజలను చైతన్య పరుస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు పరిశ్రమల,సింగరేణి సమస్యలను పరిష్కారం కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్యాలు పరిశ్రమల ప్రగతి,నూతన బొగ్గు బావుల ఏర్పాటు,కార్మికుల సంక్షేమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావలసిన విద్యుత్తు,బొగ్గు బకాయిలు రూ.42,739 కోట్లు వెంటనే చెల్లించాలని,బొగ్గు ఉత్పత్తిని 50 శాతం పర్మనెంట్ కార్మికుల ద్వారా తీయాలని డిమాండ్ చేసినారు. సంస్థపరంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాట వెంటనే చెల్లింపు తేదీని ప్రకటించి పంపిణీ చేయాలని,కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని,సింగరేణి కార్మికులకు ప్రతి కార్మికునికి 250 గజాల భూమి,యాభై లక్షల వడ్డీ లేని రుణం,సొంతింటి పథకం అమలు చేయాలని,సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం ఉండరాదని,పారిశ్రామిక చట్టాల వివాదం ప్రకారం కార్మిక సంఘాల ప్రాతినిధ్యం కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని,సింగరేణి వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రిక్రూట్మెంట్ నోటిఫికేషన్లను విడుదల చేయాలని తద్వారా నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసినారు. ధర్నా కార్యక్రమానికి మాజీ ఎంపీ వెంకటేష్ నేత,నాయకులు అందుగుల శ్రీనివాస్ తమ సంఘీభావాన్ని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కారంపూడి శ్రీనివాసరాజు,సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐలవేణి శ్రీనివాస్,శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్,మందమర్రి ఏరియా సెక్రెటరీ గుర్రం ప్రదీప్ కుమార్,ట్రెజరర్ గూడ శ్రీకాంత్,జాయింట్ సెక్రెటరీ కట్కూరి సతీష్,బోడకుంట శ్రీధర్, పాల్గొన్నారు.

## 15న వికలాంగుల మహా ధర్నాను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రణయ్ దీప్ మాదిగ



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఈనెల 15న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి ప్రణయ్ దీప్ మాదిగ తెలిపారు. శుక్రవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో ఎమ్మా ర్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 15వ తేదీ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వికలాంగుల మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామాలలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర రవీందర్, పసునూరి యాకూబ్, చిలపాక రాజు, మేకల చందు, తదితరులు పాల్గొన్నారు.

## కటాక్ష పూర్ మత్తడి పై భారీగా నిలిచిన వాహనాలు

**ఆత్మకూరు, సెప్టెంబర్12 (జనంసాక్షి):** రాత్రి కురిసిన భారీ వర్షానికి కటాక్షపూర్ చెరువు అలుగు పోస్తుండడంతో 163 జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడ్డారు. వాహనాలు గంటల తరబడి నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ను నియంత్రించారు. ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ వాహనాలను క్రమబద్ధంగా ముందుకు పంపారు. చెరువు నీటి ప్రవాహాన్ని పరిశీలించి, స్థానిక అధికారులతో కలిసి భద్రతా చర్యలు చేపట్టారు.భారీ వర్షానికి నీటి మట్టం పెరిగిన నేపథ్యంలో స్థానికులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

## భూ నిర్వాసితులకు పరిహారంపై సమీక్ష



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన గాడిపెల్లి గ్రామ భూనిర్వస్థితులతో ఏర్పాటు చేసిన ఆర్ఎన్ఆర్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి గార్లు పాల్గొన్నారు. ఈ ఆర్ ఎన్ ఆర్ సమీక్షలోలో ఇండ్లు కోల్పోయినా 12 మంది భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించే తీరు పై సమీక్ష నిర్వహించదమైనది. ఈ సమీక్షలో ఇండ్లు కోల్పోయినా వారి సందేహాలను నివృత్తి చేసేందుకు ఈ సమీక్ష నిర్వహించడమైనది. ఆర్ఎన్ఆర్ సమీక్షలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కి ఖిలా వరంగల్ తాసిల్దార్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత సిబ్బంది ,భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి రేషన్ డీలర్ మృతి

**చిట్యాల సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ద్విచక్ర వాహనం అదుపుతప్పి రేషన్ డీలర్ మృతి చెందిన సంఘటన మండలంలోని అందుకు తండా గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి . చెం దిన దాసారపు రాజయ్య (75)గత నెల 29న తన వ్యక్తిగత పనుల నిమిత్తం చైన్ పాక గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయారు. కాగా పరిస్థితి విషమించి శుక్రవారం 12:50 గంటలకు మృతి చెందాడని కు మా ఓరుడు దాసారపు మనోహర్ దరఖా స్తు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై నిరంతర పోరాటం

### జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణ



**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** అంగన్వాడి, ఆశ వర్కర్ల హక్కుల సాధన కోసం టీఎన్జీవో ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటాలు కొనసాగిస్తున్నామని ఆ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ స్పష్టం చేశారు. శుక్రవారం కడెం, బెల్లాల్ సెక్టార్ల పరిధిలోని ఆయాలు, టీచర్ల చేరిక సందర్భంగా ఆమె మాట్లాడారు. ఏఐటీయూసీ లో సభ్యత్వం రద్దు చేసుకొని టీఎన్జీవోలో సభ్యత్వం నమోదు చేసుకున్న అంగన్వాడి టీచర్లు, ఆయాలకు ఆమె స్వాగతం పలికారు. ప్రభుత్వం నుండి చెందాల్సిన లాభాలను సమకూరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే కనీస వేతన చట్టాన్ని అనుసరించి 26000 వేల వేతనం వర్తింపజేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, కడెం, బెల్లాల్ సెక్టార్ల అంగన్వాడి టీచర్లు విజయ, నిర్మల, రత్నమాల, మంగ, లక్ష్మి, జ్యోతి, భాగ్య, రేఖ, బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం



**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** ఖానాపూర్, కడెం మండలాలలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ఎం.రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు పేర్కొన్నారు. 33/11 , ఖానాపూర్, సుర్జా పూర్, ఓ పాత ఎల్లాపూర్, సత్తెనపల్లి, బీర్నంది, కడం, లింగాపూర్, బెల్లాల్ నెలవారి మరమ్మత్తుల కొరకు, 33కెవి కడెం, పెంబి ఫీడర్ పైన చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మత్తుల కారణంగా ఈ సబ్ స్టేషన్ ల పరిధిలో వచ్చే గ్రామా లన్నింటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ విని ఓయోగదారులు, రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. త్రీఫేస్ అంతరాయాన్ని రైతులకు సమయంలో సరఫరా పూరిస్తామని వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 12, (జనంసాక్షి):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో బీఏ ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, బీకాం బ్యాంకింగ్ ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్, బీకాం టాక్సేషన్, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ బాటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, బిఎస్సి ఫిజికల్ సైన్స్, మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సిబిసిఎస్ కోర్సులలో డిగ్రీ మొదటి సంవత్సరం అభ్యసించడానికి విద్యార్థులకు చిట్టచివరి అవకాశంగా ఈనెల 15 , 16వ తేదీలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ టిసితో పాటు విద్యా ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ తీసుకొని కళాశాలలో హాజరుకావాలని సూచించారు. ఇది విద్యార్థులకు ఈ యొక్క విద్యా సంవత్సరంలో చిట్టచివరి అవకాశంగా ప్రభుత్వం కల్పించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 9959269975 నంబర్ లో సంప్రదించాలన్నారు.

## విధులలో చేరిన గ్రామ పరిపాలన అధికారులు

**శాయంపేట, సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు గ్రామ పరిపాలన అధికారులు విధులలో చేరినట్లు ఎమ్మార్వో సత్యనారాయణ తెలిపారు. ఎమ్మార్వో సత్యనారాయణ మాట్లాడుతూ ..హనుమకొండ జిల్లా కలెక్టర్ నుండి నియామక పత్రాలు పొంది, మండలంలో ఉన్న 13 రెవెన్యూ గ్రామాలను 10 క్లస్టర్లుగా ఏర్పాటు చేసి పదిమంది గ్రామ పరిపాలన అధికారులు నియమించినట్లు తెలిపారు. నూతనంగా విధులలో చేరిన గ్రామ పరిపాలన అధికారులకు ఎమ్మార్వో సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యుద్ధ ప్రాతిపదికన ఏ ఐ లాబ్స్ ఏర్పాటుకు చర్యలు

**మహా ముత్తారం సెప్టెంబర్ 12( జనం సాక్షి)** మండలంలో 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజీవిబి జూనియర్ కళాశాల భవన ప్రారంబోత్సవం,మండలంలోని వివిధ గ్రామాల్లో 70 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి, 72 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడి భవనాలు, 7 గ్రామ పంచాయతీల్లో 1 కోటి 40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. శుక్రవారం ప్రారంభం అనంతరం మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే విద్యకు పెద్ద పీట వేస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. నాణ్యమైన విద్యాబోధనకు డీఎస్సీ నిర్వహించిటీచర్ల నియామకం చేపట్టామని, 10 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించామని తెలిపారు. విద్యార్థులకుకాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్య, భోజనం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నదే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. నా కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బంది లేకపోవడం వల్ల నన్ను ఆంగ్లమాధ్యమంలో చదివానని, నాలాగే విద్యార్థులు ఇంగ్లీష్ లో చదవాలని, బాలికా విద్యకు ఇబ్బంది కలగకూడదని ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మన ప్రాంతానికి పెద్ద ఎత్తున కెజిబివి, మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు.విద్యార్థులు ఒక ప్లాన్ ప్రకారం ప్రతి రోజు ఏదో ఒక పుస్తకం ఖచ్చితంగా చదవాలని, చదివిన చదువు తప్పక ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందన్నారు.గ్రామంలో ఒక్కరు చదువుకున్నా వారు.మాత్రమే కాకుండా మొత్తం గ్రామమే బాగుపడుతుందని తెలిపారు.10 వతరగతి పరీక్షలలో వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. కెజిబివిలో 10 వతరగతి విద్యార్థులకు టి ఫైబర్ ద్వారా ఏ.ఐ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి ఎదిగి మన గ్రామానికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఈ.జి.ఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కోట రాజాబాపు, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతగాని తిర్మల సమ్మయ్య, డీఈఓ రాజేందర్, ఈ ఈలు, కెజిబివి ఎస్ ఓ పుష్పవతి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదు

### మానేరు డ్యాం నీటిని విడుదల చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/టేకుమట్ల (జనంసాక్షి):**ప్రజలకు, అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే అలుగునూరు లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలి మానేరు తీర ప్రాంత ప్రజలు భయబ్రాంతులకు గురయ్యేలా చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం మానేరు డ్యాం గేట్లు ఎత్తడంతో ఒక్కసారి వరద ఉధృతి పెరిగిందని, ఈ క్రమంలోనే భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి, ఓడేడు గ్రామాల మధ్య ఉన్న మానేరువాగులో వరద ప్రవాహం పెరిగిందన్నారు. స్థానికులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కొరకు రెవెన్యూ, పోలీసు శాఖల అనుమతితో ఇసుకను ట్రాక్టర్ లలో నింపుకునే క్రమంలో వరదకు ట్రాక్టర్లు కొద్దిదూరం కొట్టుకుపోయాయని, స్థానిక ప్రజలు, టేకుమట్ల పోలీసుల సహాయంతో వాగులో చిక్కుకున్న నలుగురిని ప్రాణాపాయంతో ఒడ్డుకు చేర్చడం జరిగిందన్నారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న తాను విషయం తెలుసుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్రమత్తం చేయడం జరిగిందని, నిజామాబాద్ పర్యటన ముగించుకుని నేరుగా ఘటనా స్థలానికి రావడం జరిగిందన్నారు. ప్రమాద వివరాలను అక్కడున్న వారిని అడిగి తెలుసుకుని, ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు చెప్పారు. వివిధ ప్రసార మాధ్యమాల్లో సమాచారం ఇవ్వకుండానే లోయర్ మానేరు డ్యాం పది గేట్లు ఎత్తి, దిగువకు నీటిని వదిలిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా చాకచక్యంతో వ్యవహరించి వాగులో చిక్కుకున్న నలుగురిని కాపాడిన స్థానికులను, చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై సుధాకర్, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

## జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ



**మహదేవపూర్:సెప్టెంబర్ 12 (జనంసాక్షి):** జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల మహదేవపూర్ లో కాన అకాడమీ శిక్షణ కార్యక్రమం కాటారం సబ్ డివిజన్ ని మహదేవపూర్, పలిమెల, కాటారం, మలహర్ రావు, మహా ముత్తారం, మండలాలకు సంబంధించిన ఉన్నత పాఠశాల కేజీబీవీలు మోడల్ స్కూల్లో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఆన్లైన్ సైన్స్ బోధనలు ఉపయోగపడే విషయాల పట్ల డిపిఆర్పిలుగా టీబీఎస్ఎఫ్ అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి, కుర్రి శ్రీనివాస్, భాస్కర్ ,వసుదాప్రియ ఆధ్వర్యంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ కోర్స్ డైరెక్టర్ గా మాట్లాడుతూ . శిక్షణ పొందిన తరగతి గదిలో అమలు చేసి విద్యార్థుల్లో నైపుణ్యం పెంచాలని ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులకు విద్యా బోధన కల్పించే విధంగా ఉండాలని శిక్షణలో సూచించారు. అనంతరం బయాలజీ ఫోరం ప్రమోషన్ తో నూతనంగా వచ్చిన గోపి నాయక్. డాక్టరేట్ పిహెచ్డి పొందిన వసుధాప్రియ ను ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ ,జీవశాస్త్రం ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, శాలువతో సన్మానించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి

**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (జనం సాక్షి)** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం ఆదేశించారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మండల స్థాయి అధికారులతో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని తర్లపాడు గ్రామంలో రెండు ఇందిరమ్మ ఇండ్లకు స్లాబు వేసిన సార్ల నరసయ్యను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి ఆయనను మండలంలో అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఎంపీడీవో రత్నాకర్ రావు, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లతోపాటు మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు, మేస్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ చిట్యాల మండల స్థాయి క్రీడోత్సవాలు విజయవంతం



**చిట్యాల సెప్టెంబర్ 12(జనంసాక్షి)** మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు విజయవంతంగా జరిగాయని ఎస్జీఎఫ్ మండల కన్వీనర్ ,ఎంఈఓ కొడెపాక రఘుపతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా ఎస్జిఎఫ్ సెక్రటరీ లావుడియా జైపాల్ ,జిల్లా డివైస్ ఓ చిర్రా రఘు హాజరయ్యారు .అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారు. అనంతరం ఎస్ జి ఎఫ్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ సూదం సాంబమూర్తి మాట్లాడుతూ అండర్ 14 అండర్ 17 మండలంలోని సమస్త యాజమాన్యా పాఠశాల ల నుండి కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో 450 మంది బాల బాలికలు క్రీడోత్సవాలకు హాజరయ్యారని వెల్లడించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, బండి ప్రసాద్ ,నూకల లింగయ్య, గాజర్ల శ్రీనివాస్, స్వరూపారాణి, ఉమా, వెన్నెల, శారద ,అశోక్ ,శెట్టి భాస్కర్ ,నరేష్, సంఘ రఘుపతి, సి అర్ పి నరేష్, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12(జనంసాక్షి):**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు.ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల ననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, జిల్లా వేర్ హౌజ్ కు తరలించారు. ఈ తనిఖీలో ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, రమాదేవి, తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి ఎస్ పి నుండి అనిల్, టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓరియంటల్ ఇన్సూరెన్స్ 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 12 ( జనం సాక్షి)** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థల్లో ఒకటైన ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79 వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా నగరంలోని ములుగు రోడ్డులో గల ఓరియంటల్ ఇన్సూరెన్స్ హనుమకొండ బ్రాంచ్ కార్యాలయంలో శుక్రవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గత 7 దశాబ్దాలుగా భారతదేశంలో భీమా రంగంలో సేవలందిస్తూ పాలసీదారుల మన్ననలను పొందుతున్న ఓరియంటల్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ 79వ వసంతంలోకి అడుగుపెట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ఇన్ని సంవత్సరాల సుదీర్ఘ విజయ ప్రయాణానికి కారణమైన సహ ఉద్యోగులకు, ఏజెంట్లకు, పాలసీదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహకారాన్ని అందిస్తూ కంపెనీ ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కస్టమర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్యాచ్ మేనేజర్ కొల్లూరు రాజు తోపాటు అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ భార్గవ్, ఆఫీసర్ శ్రీనివాస్, క్యాషియర్ రాజేంద్రప్రసాద్, కార్యాలయ సిబ్బంది, 50 మంది ఏజెంట్లు మరియు పాలసీదారులు పాల్గొన్నారు.

# బొడ్డెమ్మ.. బొడ్డెమ్మా... కోల్...!





బొడ్డెమ్మను ప్రతిష్టిస్తారు. పూలతో అలంకరించిన పసుపు గౌరమ్మను చేసి బొడ్డెమ్మ పక్కన పెడతారు. అనంతరం బొడ్డెమ్మ బొడ్డెమ్మ... వలలో... బిడ్డలందరో వలలో... నీ బిడ్డ నీలాగౌరు వలలో... నిత్య మల్లె చెట్టు వలలో... అంటూ అమ్మాయిలు తొమ్మిది రోజుల పాటు ఆనందంగా ఆడిపాడుతూ ఉత్సవాలు జరుపుకుంటారు.

**గుంట బొడ్డెమ్మ...**

మనిషి అడుగు పడనిచోట ఒక గుంటను తవ్వుతారు. తర్వాత దాని చుట్టూ మళ్లీ 5 చిన్న గుంటలు చేస్తారు. ఈ గుంటలన్ని పూలతో అలంకరిస్తారు. మధ్యన ఉన్న ప్రధాన గుంటలోని పూలను అలాగే ఉంచుతారు. నాలుగు దిక్కుల ఉన్న గుంటల్లోని పూలను మాత్రం తీసివేస్తూ కొత్త పూలను వేస్తూ పాటలు పాడుతారు. చివరి రోజున గుంటలోని పూలన్నీ తీసి ఒక పాత్రలో వేసి తీసుకెళ్లి నీటిలో నిమజ్జనం చేస్తారు.

**బావిలో నిమజ్జనం...**

ప్రతిరోజు ఆటలు ఆడుకున్న తర్వాత బొడ్డెమ్మను బావిలో నిమజ్జనం చేస్తారు. దీన్ని అంపటం అంటారు. చివరి రోజు కలశంలో పోసిన బియ్యాన్ని పరమాన్నంగా బెల్లం కలిపి ప్రసాదంగా స్వీకరిస్తారు. పెళ్లీడు అమ్మాయిలు ఈ రవిక బట్టతో జాకెట్ కుట్టించుకుంటారు.

**బొడ్డెమ్మ ప్రసాదం...**

ఆటలు ఆడిన తర్వాత పప్పు, బెల్లం నైవేద్యంగా పెట్టి కొట్టెమ్మ నువ్వు నిద్రపుచ్చుతారు. బొడ్డెమ్మను నిద్రపుచ్చే క్రమంలో పాడే పాటలు తెలంగాణ సంస్కృతిలోని కమ్మదనానికి ప్రతికగా నిలుస్తాయి. బొడ్డెమ్మ పండుగ జరుపుకునే కాలంలోనే అనుములు, పెసర్లు, మొక్కజొన్నలు పండుతాయి. ఈ ధాన్యాల పేర్లన్నీ బొడ్డెమ్మ పాటలో కనిపిస్తాయి. శివుడి భార్యలైన గంగ, గౌరీల కలహాలు కూడా పాటలకు ప్రధాన వస్తువుగా ఉంటాయి.



## విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలి

- అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్,ఏడిఈ.కె.కవిత

**గూడూరు,సెప్టెంబర్12(జనంసాక్షి):** విద్యుత్ ప్రమాదాల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలని సిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కవిత రైతులకు అవగాహనా కల్పించారు.శుక్రవారం గూడూరు మండలంలోని దామరవంచ గ్రామంలో పొలంబాట,విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కవిత రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని,వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు,మోటార్ లకు,ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ మెట్టు రామ్, లైన్ ఇన్స్పెక్టర్స్ భీముడు,రాంనర్సయ్య,ఏఎల్ఎం సంతోష్,రామచందర్ఇ,తర విద్యుత్ సిబ్బందితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పాఠశాల ప్రధాన రహదారి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 12 (జనం సాక్షి):** మండలంలోని రుద్రగూడెం జడ్పి హెచ్.ఎస్ పాఠశాలలోని ప్రధాన రహదారి బురద మయంగా మారింది. చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు గుంతలలో నిలువ ఉండి బురదగ మారుతుంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలోకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## 15న తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాం రామచందర్ మాదిగ పిలుపు

**టేకుమట్ల సెప్టెంబర్ 12 (జనంసాక్షి) :** చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన ప్రకారం వికలాంగులకు 6000/- రూపాయలు, వృద్ధులు, వితంతువులకు, చేనేత, గీత కార్మికులకు 4000/- రూపాయలు పెన్షన్ పెంచాలని పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 15 వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ చందర్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలం గుమ్మడివెల్లి గ్రామంలో టేకుమట్ల మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అనంతరం గుమ్మడివెల్లి వృద్ధులు, వితంతులు, వికలాంగుల గ్రామశాఖ అధ్యక్షులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వితంతువుల కమిటీ అధ్యక్షులు బట్టల రాజేశ్వరి ఉపాధ్యక్షులు సంపంగి శారద ప్రధానకార్యదర్శి అందే శారద వృద్ధుల కమిటీ అధ్యక్షులు కాందూరి రాజగోపాల్ రెడ్డి ఉపాధ్యక్షులు నల్ల భగవాన్ రెడ్డి ప్రధానకార్యదర్శి బట్టల రాజయ్య వికలాంగులు అధ్యక్షులుగా ఆకినాపెల్లి వీరయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అక్కల రాజయ్య మాదిగ, ఎం ఎస్ ప్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ ఎం ఎస్ పి మండల ప్రధానకార్యదర్శి అంబాల సారయ్య మాదిగ మండల నాయకులు ఆకినపెల్లి మల్లన్న, ఆకినపెల్లి భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## చెరువు కొమ్ము తండ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక...

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12(జనం సాక్షి):** చెరువుకొమ్ము తండా కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ శుక్రవారం ప్రకటించారు.గ్రామ అధ్యక్షులుగా భూక్య రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కొర్ర ముస్తానాయక్, బోడ శ్రీను, ఉపాధ్యక్షులుగా బోడ రెడ్డి, వాంకుడోత్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా భూక్య వస్రామ్, కార్యదర్శిగా భూక్య రవి, కోశాధికారిగా బోడ బాలులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మాజీ ఎంపిటిసి రమ బాయి మైబుసింగ్ రాథోడ్, మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్, మండల కార్యదర్శులు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- ఊరట్టం పీజీ హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్.

**ములుగు ప్రతినిధి - తాడ్వాయి, సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఊరట్టం ఆశ్రమ హై స్కూల్ పీజీ హెడ్ మాస్టారు కల్తీ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామం లోని స్కూల్ లో మండల స్థాయి క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్తీ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మేడారం స్కూల్ హెడ్ మాస్టర్ సాయి బాబా, స్పోర్ట్స్ ఆఫీసర్ యాలం ఆదినారాయణ, పీడీ ఆదినారాయణ, మైపతి సంతోష్, యూత్ లీడర్ చెర్ప రవీందర్, కొట్టె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతం.. సర్వత్రా పూజ్యనీయుడు గురువే..

- లయన్స్ ఉపాధ్యాయ వేడుకలలో ఆర్ సి ఓ మోతె రాజుకుమార్
- నేత్ర పర్వంగా థౌజెండ్ పిల్లర్స్ ఉపాధ్యాయ సన్మాన వేడుకలు



**ఆత్మకూరు, సెప్టెంబర్ 12(జనంసాక్షి) :** సమాజంలో అన్ని వృత్తుల లోకెల్ల మహోన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి అని,గురువు సర్వత్రా పూజ్యనీయుడని మహాత్మ జ్యోతిబా పూలె, ఉమ్మడి జిల్లా విద్యా సంస్థల రిజినల్ కోఆర్డినేటర్ మోతె రాజుకుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ థౌజెండ్ పిల్లర్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మహాత్మ జ్యోతిబా పూలె బాలికల విద్యాలయంలో కళాశాల ప్రిన్స్ పాల్ టీచర్స్ హానరింగ్ చైర్మన్ జనగామ అంజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ సి ఓ రాజుకుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయులేనని వారి సేవలను కొనియాడుతూ సత్కరించటం అభినందనీయం అన్నారు. లయన్స్ జిల్లా మొదటీ ఉప గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి క్లబ్ గురుపూజోత్సవం నిర్వహించుకోవడం ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరింపచేయటం తమకు ఆనవాయితీ అని పేర్కొన్నారు.లయన్స్ జిల్లా రెండవ ఉప గవర్నర్ పుట్టా హరికిషన్ రెడ్డి మాట్లాడుతూ గురువుల చలువ వల్లే సమాజంలో మనం ఉన్నతులుగా మనుగడ సాగిస్తున్నాం అన్నారు. క్లబ్ కార్యదర్శి వైద్యం రాజు గోపాల్ స్వాగతం పలికిన ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ సి.హెచ్ సోమయ్య, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ యు. అమర్ నాథ్, క్లబ్ అధ్యక్షుడు పరికిపండ్ల వేణు లు పాల్గొన్నారు. సత్కారం అందుకున్న ఉపాధ్యాయులు వీరే వెంగళ మురళి, తిరునగరి నరేందర్, దేవసాని సవిత, పాము జ్యోతి, తదితర ప్రధాన ఉపాధ్యాయులు, డాక్టర్ గుజ్జారి రమేష్, పాము శ్రీనివాస్, కక్కెర్ల నాగరాజు, పెండెం వేణు మాదవ్, తదితర విద్యా సంస్థల కరస్పాండెంట్ లను సత్కరించారు.కొండ హనుమాన్ ప్రసాద్,ఆర్ మహాదేవ రెడ్డి,జంగ తిరుపతి రెడ్డి,భార్గవి వరలక్ష్మి, స్వప్న, ధనలక్ష్మి, మానస, రజిత, తదితర ఎం.జే.పి కళాశాల అధ్యాపకులను జ్ఞాపిక,దుశ్శాలువ, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన స్వాగతం నృత్యం మరియు కూచిపూడి నృత్యాలు ఆహుతులను ఆకర్షించాయి ఇంకా ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్,మధుసూదన్ రెడ్డి తదితర క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వన మహోత్సవం



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12(జనం సాక్షి):** ఏక్ పేడ్ కే నాం 2.0 కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పిన్నింటి బాలాజీ రావు ఉపాధ్యాయులు ఉదయ్ కుమార్, మాధవి, మొగిలి, మాధవి, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.